# "నీవు స్వస్థపడగోరుచున్నావా?"

# (5:1–18)

ఒక అమెరికా దేశీయునికి "బేతెస్ద" అనే పేరు చెబితే బేతెస్ద నౌకాదళ ఆస్పత్రి మరియు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (జాతీయ ఆరోగ్య సంస్థ) అనేవాటిని గుర్తు చేయవచ్చు. మేరీలాండ్ అనే చిన్న బస్తీకి ఆ పేరు లోక ప్రసిద్ధమైన పేరును తెచ్చిపెట్టింది. తాను నమ్ముకున్న సలహాదారుడైన హారీ హాప్‌కిన్స్‌తో పాటు మాజీ యు. ఎస్. ప్రసిడెంటైన ఫ్రాంక్‌లిన్ డి. రూజ్‌వెల్ట్ ఆ బస్తీలోగుండా ఒక రోజున కారులో వెళ్లుతున్నాడట. అప్పుడు హాప్‌కిన్స్ వింతైన ఆ పేరును దానికున్న పూర్వగాథను ప్రస్తావించాడట. దాన్ని వినడంతో, క్రొత్త నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ నిర్మాణానికి పరిపూర్ణమైన స్థలంగా ప్రసిడెంట్ రూజ్‌వెల్ట్ తీర్మానించాడట.[1] బేతెస్ద అనేది స్వస్థపరచబడు స్థలం అనేదానికి పరిపూర్ణమైన పేరులా కన్పిస్తుంది.

### స్వస్థత (5:1-8)

యెరూషలేములో గొర్రెల ద్వారమున "కనికరముగల యిల్లు" అని అర్థమిచ్చునట్టి "బేతెస్ద"[2] అనే ఒక కోనేరు ఉంది. అది బాగుచేయబడు స్థలంగా పేర్కొనబడింది. గనుక, "గ్రుడ్డివారు, కుంటివారు, ఊచకాలు చేతులు గలవారు" ఆ కోనేరు చుట్టునున్న అయిదు మంటపాలను తమ నివాస స్థలంగా చేసికొన్నారు. యెరూషలేములో ఉన్న బాధ వేదన అనుభవించేవారందరు అక్కడ కూడడంవలన అది చాలా కనికరమును కోరు చోటుగా రూపొందింది. వారి కుటుంబాల్లోనుండి తరుమబడిన వారైనట్టు అనేకులు అక్కడికి వచ్చారు. ఈ రోజుల్లో కూడా ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో, కుటుంబ సభ్యుడు తన ఆరోగ్యాన్ని కోల్పోయిన "తన బరువునే తాను" మోసికోలేక పోయినవాడైనట్టయితే, ప్రక్కనున్న ఒక పట్టణానికి వానిని తీసికొనిపోయి అడుక్కొని బ్రదకడానికి విడిచిపెట్టతారు. ఆలాటి అలవాటు మొదటి శతాబ్దపు యెరూషలేమునకు సహజమే.

బాధింపబడినవారు బేతెస్ద కోనేటి వద్ద కూడా కూడారు. ఎందుకంటే అక్కడ వారు నిరీక్షణయను చిన్న ఆశాజ్యోతిని కనుగొన్నారు. బాగుపడడానికి యితర విధానాలను వారు ప్రయత్నించి చూచినట్టును, ఏదీ పనిచేయనట్టును వారు కన్పిస్తారు. అయినా, ఆ కోనేటి వద్ద బాగుపడతారన్న సంగతిని గూర్చి వినినప్పుడు, దాని అద్భుతమైన శక్తుల ప్రభావాన్ని ప్రయత్నించ వారు కోరుతున్నట్టున్నారు. అమెరికాలో వైద్యశాస్త్రంవల్ల నయంకాని సమయంలో సంప్రదాయ బద్ధంకాని చికిత్సలపట్ల తర్జన భర్జనలు జరుగు తున్నాయి. అలాటి చికిత్సలకు సంబంధించిన మన అభిప్రాయం ఏమైనా కాని –

మనం చదువబోయే సమయంలో బాగౌతుందన్న ఏ చిన్న అవకాశమున్నా దాన్ని మనం ప్రయత్నిస్తాం. బేతెస్ద వద్ద విడిచిపెట్టబడిన వారి హృదయం అలా స్పందిస్తూ ఉంటుంది.

ఒక యూదుల పండుగ సమయంలో, యెరూషలేము గుంపులతో నిండి ఉత్సాహము పొంగిపోతున్నప్పుడు, యేసు బేతెస్ద కోనేటి వద్ద నడుస్తూ, ముప్పై ఎనిమిది ఏండ్లనుండి వ్యాధిచే పడియున్న ఒక వ్యక్తిని చూచాడు (5:5). ఈ సంవత్సరం నేను ఆ భాగం చదివినప్పుడు ఆ మనిషి యొక్క వ్యాధిని గూర్చిన కాలం విషయమై నాకు తట్టినంతగా ఎన్నడు అక్కడున్న చిన్న వివరణ నాకు తట్టలేదు. మేలో నాకు ముప్పై ఎనిమిది ఏండ్లు నిండాయి. నేను ఎంత కాలం జీవించానో అంత కాలంగా అతడు రోగియై అక్కడే పడియున్నాడు! ఆ ముప్పై ఎనిమిది ఏండ్లు అతనికి ఎలా గడిచిపోయాయో నేను అర్థం చేసికోలేను.

అతనిని కోనేటి వద్ద చూచి అతని కథను ఎరిగిన తరువాత "స్వస్థత పొందగోరు చున్నావా?" (5:6) అంటూ బహు వింతైన ప్రశ్నను యేసు అతన్ని అడుగుతున్నాడు: అలా ఆయన ఎందుకు అడిగాడు? ప్రతి వ్యాధిగ్రస్థుడు బాగుపడాలని కోరుకొనడం సహజమే గదా? అలాటప్పుడు కుంటివానిని నడువగోరుతున్నావా? అని అడగడం, నిర్దయ, అవమానం చేయడమే గదా?

ముందుకు సాగేకొద్దీ అది నిజంగా మంచి ప్రశ్నయేనన్న విషయాన్ని మనం చూడగలం – యేసు అడుగ గలిగిన అతి శ్రేష్ఠమైన ప్రశ్న అయ్యుండవచ్చు. అది ముఖ్యమయ్యింది ఎందుకంటె ప్రతి ఒక్కడు బాగుపడగోరడు. మన జీవితంలో ఏదైనా మార్పు జరిగితే, అది నీటి అలలవలె సహజంగా లోకంలోని మిగిలిన ప్రతి దానిని మార్చుకొంటూ పోతుంది. ఆ కుంటివాడు అలా మార్పులు చేసికొనడానికి యిష్టపడతాడా? దానికి సంబంధించిన బాధ్యతను అతడు వహిస్తాడా? క్రమబద్ధమైన పని కుదుర్చుకొని అనుదినం ఆ పనికి అతడు వెళ్లతాడా? ఆపదకు గురియైన వాని గుర్తింపు పోగొట్టుకొని బ్రదుకనుద్దేశిస్తాడా? తాను అనుభవించే బాధ శరీర సంబంధమైనదైనా, ఉద్వేగ సంబంధ మైనదైనా, ఆత్మ సంబంధమైనదైనా, "స్వస్థపడ గోరుచున్నావా?" అనేది నిజంగానే మంచి ప్రశ్నయై ఉంది.

ఆ రోగి – "అయ్యా, నీళ్లు కదిలింపబడినప్పుడు (స్వస్థత సాధ్యమయ్యేటప్పుడు) నన్ను కోనేటిలోనికి దించుటకు నాకు ఎవడును లేడు గనుక నేను వచ్చునంతలో మరియొకడు నాకంటె ముందుగా దిగునని ఆయనకు ఉత్తరమిచ్చెను" (5:7). అప్పుడు యేసు, "నీవు లేచి నీ పరుపెత్తికొని నడువుమని వానితో చెప్పగా" (5:8), ఆ మనుష్యుడు తనకే ఆశ్చర్యం కలిగేలా, తన్ను ఎరిగిన వారికి ఆశ్చర్యము కలిగేలా, యేసు తనతో చెప్పినట్టే చేశాడు: అతడు నడువనారంభించాడు! ఈ సువార్తలో యోహాను విశ్వాసాన్ని గూర్చి నొక్కి చెప్పిన కారణాన, ఆ మనుష్యుని విశ్వాసాన్ని గూర్చి ఏమియు ప్రస్తావించ బడలేదనేది గమనార్హం. వాస్తవానికి, తనకు సంభవించిన దానియంతటిని బట్టి, అద్భుతమైన తన స్వస్థతను బట్టి అతడు తబ్బిబ్బు అయ్యుంటాడు.

## వాగ్వాదము (5:9-15)

ముప్పై ఎనిమిది సంవత్సరాలు కుంటివాడవైయుండి, నీవు బాగుపరచబడిన రోజున నీ పరుపు ఎత్తికొని నీవు నడుస్తున్నందుకు జనులు నిన్ను విమర్శింప సాగారంటే నీవు దాన్ని ఊహించగలవా? కోనేటి వద్ద పడియుండిన మనిషికి అదే జరిగింది. అలా చేసినందుకు యూదా మత నాయకులు అతన్ని గద్దించారు, వారి మనస్సులో అది సబ్బాతును ఉల్లంఘించడమైయుంది (5:10). ఒకప్పుడు కుంటివానిగా ఉన్నవాని వద్ద గొప్ప ప్రత్యుత్తరముంది: నన్ను స్వస్థపరచినవాడు – నీ పరుపెత్తుకొని నడువుమని నాతో చెప్పెను నన్ను స్వస్థపరచినవాని కోర్కెను కాదనగలవాడెవడు? అని అతడు తెలిపాడు.

రెండు విధాలుగా సబ్బాతు ఉల్లంఘించబడిందని భావించిన యూదా మత నాయకులు బహుగా అభ్యంతరపడ్డారు. సబ్బాతు దినాన అతడు తన పరుపెత్తుకొని వెళ్లడం తొలి అభ్యంతరం మరియు యేసు అతన్ని సబ్బాతు దినాన బాగుచేశాడనేది రెండవ అభ్యంతరం. ముప్పై ఎనిమిది యేండ్లనుండి తాను అనుభవిస్తున్న బాధనుండి అతడు విడుదల పొందాడని ఉత్సాహ భరితులై ఉండవలసియుంది! ఏదియెలాగున్నా, వారు తమ పారంపర్యాల్లో ఎంతగా మునిగిపోయి ఉన్నారంటే, ఆ మనుష్యునిచేతను అతనిని స్వస్థపరచినవాడు సబ్బాతును ఉల్లఘించినట్టు మాత్రమే ఆలోచింపగలుగుతున్నారే తప్ప మిగిలినదేదియు వారికి పట్టలేదు.

రబ్బీల పారంపర్యాలకు సంబంధించి సబ్బాతు యేసు ఉపయోగించే గీటు రాయియై ఉంది. పాత నిబంధనలో సబ్బాతు దినాచారము ముక్కు సూటియైనది, స్వల్పమైనది: ఏడవ దినాన వారు జీవనోపాధి సంబంధమైన ఏ పనియు చేయకూడదు.[3] ప్రభువైన యేసు దినాలు వచ్చేసరికి సబ్బాతు దినాన ఏమి చేయవచ్చు, ఏమి చేయకూడదనే విషయంలో రబ్బీలు చాల పెద్ద ఎత్తున చర్చను సృజించారు. మొదటి శతాబ్దంలో అమలులో ఉన్న అనేక ఉపదేశాలు మిష్నాలో దాఖలు చేస్తూ సబ్బాతుకు ఏకంగా ఒక భాగాన్నే కేటాయించారు. మొత్తం మీద, ముప్పై తొమ్మిది రకాలైన పని సబ్బాతు దినాన నిషేధించబడింది. ఎత్తడం, రుబ్బడం, నూర్చడం, కాల్చడం, అల్లడం, వేటాడడం, రెండు (ఉత్తరాలు?) వ్రాయడం, నిప్పు రాజబెట్టడం, సమ్మెటతో కొట్టడం వంటివి చేయకూడదు.[4]

వాస్తవానికి, సబ్బాతును గూర్చిన చట్టాలు చేతులు దాటిపోయాయి, ఏది ఉద్దేశింపబడలేదో అది చేయడానికి అవి పని చేశాయి. మరో సందర్భంలో, "విశ్రాంతి దినము మనుష్యులకొరకే నియమింపబడెను గాని మనుష్యులు విశ్రాంతిదినము కొరకు నియమింపబడలేదు. అందువలన మనుష్యకుమారుడు విశ్రాంతిదినమునకును ప్రభువై యున్నాడని" ఆయన వారితో చెప్పాడు (మార్కు 2:27, 28). ఈ లేఖన భాగమందు గుప్తమై ఉన్నట్టుగా, సబ్బాతు విషయమై ప్రభువైన యేసుకును, యూదా మత నాయకులకును మధ్య రేగిన వివాదాలు సబ్బాతును ఉల్లంఘించిన దానికంటెను సబ్బాతు దినాన ఆయన జరిగించిన స్వస్థత ఆయన నిజమైన గుర్తింపును బయలుపరుస్తుంది అనేది మించినదైయుంది.

## ఫలితాలు (5:16-18)

తాను స్వస్థపరచబడిన సమయంలో, కోనేటి వద్ద కూర్చున్నవానికి, "నీవు లేచి నీ పరుపెత్తుకొని నడువుమని వానితో చెప్పిన"దెవరో అతనికి తెలియదు. యేసు వెంటనే అక్కడ పండుగ సందర్భంగా కూడియున్న గుంపులోనుండి మెల్లగా తప్పించుకొని పోయాడు. ఏదియెలాగున్నా, ఆ వాగ్వాదం అయిన వెంటనే ఆ మనుష్యుని యేసు దేవాలయంలో కలిసికొని, "ఇదిగో స్వస్థతనొందితివి; మరి యెక్కువ కీడు నీకు కలుగకుండునట్లు ఇకను పాపము చేయకుమని చెప్పగా" (5:14), రెండవమారు ఆ మనుష్యుడు యేసును ఎదుర్కొనిన తరువాత అతడు యూదా మత నాయకుల వద్దకు వెళ్లి తన్ను స్వస్థపరచింది యేసు అని అతడు తెలియజేశాడు.

యూదా మత నాయకుల యొక్క ప్రత్యుత్తరము నెమ్మదిగాను, న్యాయసమ్మతంగాను లేదు. నూతన సమాచారాన్ని ఆలోచింప తీసికొని ముందుకు యింకను పరిశీలించడానికి వారు పూనుకోలేదు. దానికి బదులు, "యేసును హింసించిరి" – వారు ఊహించినట్టి విధంగా ఆయన సబ్బాతును ఉల్లంఘించాడనే ఈ పని చేశారు (5:16). తన్ను ఎదిరించే వారు రహస్యంగా ఏమనుకుంటున్నారో ఆయన అప్పుడు ధైర్యంగా వ్యక్తపరచాడు. "నా తండ్రి యిదివరకు పని చేయుచున్నాడు, నేనును చేయుచున్నానని" ఆయన వారికి ఉత్తరమిచ్చాడు (5:17). వారి తీవ్రమైన అనుమానాలన్నీ స్థిరపడ్డాయి. ఇంతకు అసలైన సమస్య సబ్బాతు దినాన పని చేయడం కాదు; యేసు ఎవరైయున్నారు ఆయనకు ఈ అధికారం ఎక్కడనుండి వచ్చింది అనేదే సమస్యగా మారినట్టుంది. సబ్బాతు దినాన స్వస్థపరచాడంటే, యేసు సబ్బాతుకంటె గొప్పవాడన్న మాటే. ఆ అవకాశాన్ని గూర్చి ఆలోచించడానికి బదులు, యూదా మత నాయకులు గుడ్డిగా యేసును చంపాలని ఆలోచిస్తున్నారు (5:18). దేవుడు తనకు తండ్రియని చెప్పుకొనడంలో ఆయన "తన్ను దేవునితో సమానునిగా చేసికొంటున్నాడని" వారు గుర్తించారు (5:18). ఆగస్టీన్ చెప్పినట్టే "అద్భుతంవలన కలిగే వెలుగుకంటె సబ్బాతు దినంనుండి వారు చీకటిని వెదకారు."

ఈ లేఖన భాగమంతటిలో "సూచక క్రియ" అనే మాట కన్పించలేదు. ఈ సువార్త రచనలో, "సూచక క్రియలనేవి" వాటిని అధిగమించి, తన అద్భుత శక్తికి మూలమైన దానిని సూచించడానికి యేసు చేసిన అద్భుతాలైయున్నాయి. ఈ కథనంలో తప్పక అద్భుతం జరిగింపబడింది. ఏదియెలాగున్నా, ఆ ప్రజలు ఎంతగా కఠిన హృదయులై ఉన్నారంటే, అద్భుతాన్ని దాటి ఆ అద్భుత మూలాన్ని చూడలేనివారైయున్నారు. తత్ఫలితంగా, యోహాను దీనిని "సూచక క్రియ" అని ఎన్నడు సూచింపలేదు.

కోనేటి వద్ద మనిషిని స్వస్థపరచడానికి సంబంధించిన సంఘటనలోనిది మార్పు పొందనిదిగా చెప్పవచ్చు. అపొస్తలుల కార్యాల్లో మాటి మాటికి మార్పు పొందినవారి సంఘటనలు మనం కనుగొంటున్నట్టు, ఈ జనులు సత్యానికి ఎదురుపడినవారైనా, వారు దాన్ని అంగీకరించడానికి యిష్టం లేనివారైనట్టున్నారు. "ఆ వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని చీకటి దాని గ్రహింపకుండెను" అనేది యిలాటిదే (1:5). యేసును అంగీకరించడానికి యూదా మత నాయకులు నిరాకరించిన దానికి ఫలితంగా

యేసును కఠినంగా ఎదిరించడం ఈ సువార్తలో యిక్కడనుండి ఆరంభమౌతుంది.

## ముగింపు

4, 5 అధ్యాయాల మధ్య జరిగిన దురదృష్టకరమైన విభజనవలన, 4:46–54లో ఉన్న ప్రధానికిని, 5:1–18లో ఉన్న యెరూషలేము నాయకుల యొక్క విషయానికిని సంబంధం పెట్టడానికి కుదరకపోయింది. ఇద్దరు కూడా అద్భుతాన్ని చూచినవారే. ఏదో ఒకని స్వస్థపరచడంలో దేవుని శక్తిని చూచినవారే. యేసు యొక్క గుర్తింపు అనే ప్రశ్నతో యిద్దరును పెనుగులాడవలసి వచ్చినవారే. అనేక విధాలుగా యిద్దరి పరిస్థితులకు ప్రధానంగా ఒకేలా కన్పించే పోలికలున్నాయి. అయినా వారి తీర్మానాలు సంపూర్ణంగా వ్యతిరేకమైనవై ఉన్నాయి. 4వ అధ్యాయంలోని "సూచక క్రియ" రోగియై ఉండిన బాలుని తండ్రి హృదయంలో విశ్వాసాన్ని పుట్టింపగా, 5వ అధ్యాయంలోని సూచక క్రియ యూదా మత నాయకుల హృదయాలను కఠినం చేసింది.

ఈ సంగతులు తిరిగి చెప్పబడుతుండగా, నేడు వినేవారందరిలో అదే విధమైన రెండు ప్రత్యుత్తరాలు అనుభవించబడుతున్నాయి. ఈ లేఖన భాగాల్లో వ్రాయబడిన వాటిని బట్టి కొందరు లోతైన విశ్వాసానికి నడిపింపబడుతున్నారు, యితరులు అదే మాటలు వింటూ దేవునినుండి యింకను దూరమౌతునే ఉన్నారు. ఈ సువార్త రచనలో యోహాను యొక్క ఉద్దేశాన్ని మరలా జ్ఞాపకం చేసికొందాం:

> మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యులయెదుట చేసెను; అవి యీ గ్రంథమందు వ్రాయబడియుండలేదు గాని యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను (20:30, 31).

నీవు ఆలకిస్తున్నావా? నీవు గమనిస్తున్నావా? నీవు వెదకుతున్నావా? నీ హృదయం తెరువబడియుందా? ఈ దినాన ఈ లేఖన భాగం నిన్ను ఏ వైపుకు కదిలించింది?

---

సూచనలు

[1]Gerard Sloyan, *John*, Interpretation: A Bible Commentary for Teaching and Preaching (Atlanta, Ga.: John Knox Press, 1988), 78. [2]Also Bethzatha or Bethsaida. [3]నిర్గమ. 20:8–11; ద్వితీయో. 5:12–15. [4]M. Shabb. 7:2.